19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 06 మార్చి 2025 పేజీలు : 8

## ఏసీబీకి చిక్కిన కోరుట్ల ఎస్ఐ-3



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 5:** జగిత్యాల జిల్లా కోరుట్ల ఎస్ఐ -3 శంకరయ్య బుధవారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం జోగినిపల్లి శివారులో గత నెలలో మామిడితోటలో పేకాట ఆడుతూ ఎనిమిది మంది పట్టు పడగా వారి వద్ద నుండి రూ.23,000 నగదును స్వాధీనం చేసుకొని కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఎనిమిది మందిలో ఏడు మంది సెల్ ఫోన్లు తిరిగి ఇచ్చి బండారు శ్రీనివాస్ సెల్ ఫోన్ మాత్రం ఇవ్వలేదు. శ్రీనివాస్ ఫోన్ తిరిగి ఇవ్వడానికి రూ. 5000 డిమాండ్ చేయగా బండారు శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు బండారి శ్రీనివాస్ బుధవారం కోరుట్లలో శంకరయ్య ఎస్సై-3కి రూ.5000 ఇస్తుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో వల పని పట్టుకున్నారు.



**-మేదావుల ఎన్నికలో డబ్బు సంచుల ప్రభావం విడ్డూరం**

**-చెల్లని మేధావుల ఓట్లు విచారకరం**



సంస్థలప్రతినిధులు, శాస నసభ,పట్టభద్ర,ఉపాధ్యయలు, గవర్నర్ కోటానుండి సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది.వీరి ని ఎమ్మెల్సీలుగా పరిగణిస్తారు. శాసన సభలో ప్రభుత్వం చేసిన బిల్లులను శాసన మండలి లో నున్న మేధావులైన ఎమ్మెల్సీలు చర్చించి వీటివల్ల ప్రజలకుమేలు జరిగితే ఆమోదించడం, లేదంటే సవరించడం, వ్యతిరేకించడం చేయాలి,అసెంబ్లీలో సభ్యులు ఏది ఆమోదిస్తే అదే శాసన మం డలిలో ఆమోదం పొందడం పరి పాటిగామారింది.శాసనమండలి

### శాసనమండలి ప్రజాప్రయోజనాలు నెరవేరుస్తుందా?



# రాజకీయ స్వప్రయోజనాలకే పరిమితమైందా?

చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 5 : దేశంలో శాసన మండలి ఏర్పా టు చేసుకున్న కొన్ని రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.మనతోపాటు కేవలం 6 రాష్ట్రాల్లో మాత్రమే శాసన మండలి వ్యవస్థ ఉంది. మిగిలిన రాష్ట్రాల్లో ఈ శాసన మండళ్లు ఏర్పాటు చేసుకోకుం డానే ప్రభుత్వాలు పని చేస్తున్నా యి. శాసన మండలి ఏర్పాటు ఉద్దేశం మంచిదే అయినప్పటికీ వీటితో ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ నాయకుల స్వప్రయో జనాలకే పరిమితం అయినట్లు అభిప్రాయంవ్యక్తమౌతుంది.చాలా రాష్ట్రాలు వీటికి దురంగా ఉ న్నాయి.శాసనమండళి 169అధికరణ ప్రకారంశాసనసభలో 2/3 మెజారిటీతో ఆమోదం పొంది 171 అధికారణ ద్వారాఏర్పాటు చేసుకోవచ్చు, ఈ బిల్లుకేంద్రంలో పార్లమెంట్, రాజ్యాసభల్లో ఆమోదం పొంది రాష్ట్రపతిఆమోదముద్రతోఏర్పాటవుతుంది.రద్దుకు కూడా అదే పద్ధతిలో చేసుకోవ చ్చు.శాసన మండలి ఎన్నికల్లో ప్రజలు పరోక్షంగా పాల్గొంటారు. స్థానిక లో కూడా ప్రభుత్వానికి చెందిన మండలిసభ్యులసంఖ్య ఎక్కువ ఉండడమే దీనికికారణం.అలాం టప్పుడుఈ పెద్దలసభవల్ల ప్రజా ప్రయోజనం చేకూరడం లేదనేది సుస్పష్టం.అందుకే దేశంలోచాలా రాష్ట్రాలు శాసన మండళ్ళకు దూరంగాఉన్నాయనిచెప్పవచ్చుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసన మండలిలో కాంగ్రెస్సభ్యులసంఖ్య ఎక్కువగా ఉండడంతో శాసనసభ సభ ఆ మోదించిచిన బిల్లులకు మండ లి సభ్యులు అడ్డుపడడంతో శాస న మండలిని -2లో

## నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**-నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** పోలీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్ ) నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని, శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు ఎస్సారెస్పీ క్వార్టర్స్ లో ఉండేదని, అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ తమదృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగిందన్నారు. జగిలాలు నేరాల నిరోధం, విచారణ మరియు భద్రతాపరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని, వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత, ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయని తెలిపారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు -2లో

## సినిమా షూటింగులకు జగిత్యాల కేంద్రం కావడం అభినందనీయం

**-జగిత్యాల డిఎస్పి రఘుచందర్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** జగిత్యాల జిల్లా కేంద్రం గా సినిమా షూటింగులు జరగడం శుభపరిణామ మని జగిత్యాల డిఎస్పి రఘుచందర్ అన్నారు. జగిత్యాల జిల్లా సారంగా పూర్ మండలం నగునూర్ లచ్చక్కపే టకు చెందిన ధన్ రాజ్ లెక్కల దరక త్వంలో గరుడవేగ అంజి ఫోటోగ్రఫీలో అమరావతి మూవీ మేకర్స్ అధినేత అశోక్ నిర్మాణ సారథ్యంలో నిర్మిస్తున్న హే చికితా సినిమా సన్నివేశాలను బుధవారం డీఎస్పీ రఘుచందర్, టౌన్ సీఐ వేణుగోపాల్ లు తిలకించారు. జగిత్యాలలోని విరుపాక్షి గార్డెన్ లో పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సన్నివేశాలను తెరకెక్కించారు. యూనిట్లో సినీ నటులు ఈటీవీ ప్రభాకర్ సీఐగా నటిస్తుండగా హీరో అభిరామ్, అతని స్నేహితులతో కలిసి పాల్గొన్న లొకేషన్ దర్శకులు ధన్ రాజ్, గరుడవేగా అంజి స్వీయ పర్యవేక్షణలో షూటింగ్ జరుగుతున్న తీరును తిలకించి చిత్ర యూన్టిని వారు అభినందించారు. గత కొన్ని రోజులుగా నాగునుర్, లచ్చక్కపేట, ఆలూరు తదితర ప్రాంతాల్లో -2లో

## నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :** పెద్దపల్లి జిల్లాడిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం లో మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ 2025 డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి చే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధిగా పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరామ్ మరియు డాక్టర్ వాణిశ్రీ డాక్టర్ సుధాకర్ రెడ్డి డాక్టర్ రాజమౌళి మరియు రాష్ట్ర శాఖ నుండి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి బి దేవి సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియునూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ మరియు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు కే రమేష్ బి సాలమ్మ దయామణి కలిముద్దీన్ సువార్త సరస్వతి షీలా రాణి మరియు సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఓసిపి-1 ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :** రామగుండం-3 ఏరియా లోని సింగరేణి సంస్థ ఓసిపి-1 ఉపరితల గనిని బుధవారం డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వేంకటేశ్వర్లు సందర్శించారు. వారు వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు డైరెక్టర్ కి వివరించారు. వారితో పాటు ఎస్వోటుజియం జి.రఘుపతి, మేనేజర్ ఉదయ్ హరిజన్, ఇతర అధికారులు ఉన్నారు.

## సినిమా షూటింగులకు జగిత్యాల కేంద్రం కావడం అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి...**సినిమా షూటింగ్ జరుగగా సినిమా హీరోయిన్ దివిజా ప్రభాకర్, మిగితా తారాగనం పాల్గొన్నారని ధన్ రాజ్ తెలిపారు. సినిమా లొకేషన్ లో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఎన్నం కిషన్ రెడ్డి, సార ఆయన్స్ రెడ్డిలు పాల్గొని ధన్ రాజ్, గరుడ వేగా అంజి, నటులు అభిరామ్, ప్రభాకర్, చిత్ర యూనిటుకు అభినందనలు తెలిపారు.

## కమాన్ పూర్‌లో బిజెపి సంబరాలు.

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 5:** కమాన్ పూర్ మండల కేంద్రంలో కమాన్ పూర్ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఎమ్మెల్సీ అంజి రెడ్డి గెలుపు కు భారీ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మచ్చగిరి రాము మాట్లాడుతూ.... ఈ గెలుపు బిజెపి కార్యకర్తల శ్రమకు ఫలితం ఈ గెలుపు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త యొక్క కష్టం కాబట్టి ఈ గెలుపును కార్యకర్తలందరూ మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ గెలుపు సునాయాసంగా వచ్చింది కాదు. నాలుగు పూర్వ జిల్లాల కార్యకర్తలు శ్రమకు ఫలితంగా వచ్చింది కాబట్టి ఈ గెలుపు అనిర్వచనీయం. ఇదే ఊపుతో వచ్చే స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త అందరు కష్టపడి గెలవాలని అన్నారు.

# రైలును పునరుద్ధరించిన కేంద్రమంత్రికి ధన్యవాదాలు

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5.** కేంద్ర రైల్వే మంత్రికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరియు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు. కరోనా సమయంలో నిలిచిపోయిన కాజీపేట - బల్లర్ష రైలు తిరిగి ప్రారంభించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. కరోనా సమయంలో నిలిచిపోయిన కాజీపేట - బల్లర్ష రైలు నిలుపుదలతో ప్రయాణికులు, పలు వ్యాపార సంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మరియు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులను పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మరియు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలు కోరారు. దీంతో రైల్వే అధికారులు వెంటనే స్పందించి రైల్వే శాఖ కాజీపేట టు బల్లర్ష రైలు పునరుద్ధరణ రైల్వే అధికారులు చేపట్టారు. కాజీపేట - బల్లర్ష రైలు పునః ప్రారంభంతో వరంగల్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, జిల్లాల ప్రజలు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి ధన్యవాదాలు తెలిపారు.

# శాసన మండలి ప్రజా ప్రయోజనాలు నెరవేరుస్తుందా?...

**మొదటి పేజీ తరువాయి..** రద్దుచేసిన విషయం తెలిసిందే, అయితే తిరిగి వైఎస్ రాజశేఖరరెడ్డిముఖ్యమంత్రి ఉన్న సమయం 2004 లోతిరిగిమండ లిని ఏర్పాటుచేశారు. ఎమ్మెల్సీల పదవీకాలం 6 సంవత్సరాలు ఉంటుంది. ఈ మండలి ఏర్పా టు తో రాజకీయ నిరుద్యోగంతో పాటు స్వప్రయోజనాలు తీరడం తప్పప్రజలకుఎలాంటి ప్రయోజ నం లేక పోగా ప్రజాధనం వృధా అవుతుందనేఅభిప్రాయంఉంది. అయితే ఇటీవల తెలంగాణ లో జరిగినపట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసిన మేదావివర్గం తమ గెలుపుకోసం డబ్బుసంచులతో ఓటర్లనుప్రలో బపెట్టడం విడ్డూరం. మేదావుల సభకుఎన్నికయ్యే వ్యక్తినిస్వార్థం తో ప్రజాప్రయోజనాలు కాపాడే వ్యక్తిత్వం కలిగి ఉండాలికాని, డబ్బులు పంచి గెలువాలనుకో వడంతోనే వారి నైజం బయట పడింది. కనీసం ఓటు వేసే పద్ధతి తెలియనిపట్టభద్రులు,ఉపాధ్యా యులు ఉండడం విచారకరం. విద్యా వంతులైన మేధావుల ఎన్నికల్లో అధిక సంఖ్యలో చెల్ల ని ఓట్లు వెలుగు చూడడం వల్ల పలువురుముక్కునవేలేసుకునే పరిస్థితి. ఇలాంటి మేధావులు డబ్బు సంచులతో శాసన మండ లికి ఎన్నికై స్వప్రయోజనాలకు పదవులనువాడుకొని ప్రజాసమ స్యలను గాలికొదిలేసినప్పుడు ఈ శాసనమండలి ఉండి ఉప యోగం లేదన్న అభిప్రాయాన్ని ప్రజలువ్యక్తంచేస్తున్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ లాగ శాసన మండలి రద్దుచేయడమే మంచిదని ప్రజలు వాపోతున్నా రు. మేదావుల మండలి వ్యవస్థ పక్కదారి పట్టి రాజకీయపునరా వాసంగా మారడం విచారకరం.

# నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి....అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు (డ్రగ్స్ ), బాంబులు (ఎక్స్ప్లసివ్స్ ), మరియు ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో మరియు ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనదన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ, వైద్య సంరక్షణ, మరియు తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల కోసం గదులను ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ సాధించిన డాగ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు,డిఎస్పి లు రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, డీసీఆర్బీ, ఎస్బి, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీధర్, మరియు ఆర్ఎస్ఐలు, డాగ్స్ హాండ్లర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమాన్ పూర్‌లో బిజెపి సంబరాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 5.** కమాన్ పూర్ మండల కేంద్రంలో కమాన్ పూర్ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఎమ్మెల్సీ అంజి రెడ్డి గెలుపు కు భారీ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మచ్చగిరి రాము మాట్లాడుతూ.... ఈ గెలుపు బిజెపి కార్యకర్తల శ్రమకు ఫలితం ఈ గెలుపు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త యొక్క కష్టం కాబట్టి ఈ గెలుపును కార్యకర్తలందరూ మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ గెలుపు సునాయాసంగా వచ్చింది కాదు. నాలుగు పూర్వ జిల్లాల కార్యకర్తలు శ్రమకు ఫలితంగా వచ్చింది కాబట్టి ఈ గెలుపు అనిర్వచనీయం. ఇదే ఊపుతో వచ్చే స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త అందరు కష్టపడి గెలవాలని అన్నారు. కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి ని గెలిపించిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదములు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలో గోల్కొండ కోట మీద కాషాయ జెండా ఎగిరే వరకు అందరం శ్రమిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల నాయకులు మట్ట శంకర్, జంగేపల్లి అజయ్, బర్లసరి, మల్లారపు అరుణ్ కుమార్, ఇరుగు రాళ్ల పోచం , కొమ్ము శ్రీనివాస్,పిల్లి చంద్రయ్య, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి

## -జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలో ఈ నెల 10నుండి 22 వరకు నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తుల సౌకర్యాల కోసం ప్రత్యేక దృష్టి తో పనులు చేపట్టాలని జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ముందుగా కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి గోదావరి నది వద్ద స్నాన ఘట్టాలను, భక్తులకు స్నానమాచరించే పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నది తీరాన భక్తులకు ఇబ్బంది కలగకుండా లైట్స్, చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.మహిళలకు డ్రెస్ చేంజ్ రూములు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ , ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ ప్రాంగణం ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదించిన శ్రీ మఠం సంబంధిత 4 ఎకరాల ఖాళీ స్థలంలో స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.శ్రీ వారి కళ్యాణానికి కోసం దేవాలయ శాఖ అనుమతి తో కళ్యాణ వేదిక వద్ద కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గత ఏడాది భక్తులు సుమారు 3లక్షల వరకు వచ్చారని ఈ సారి ఇంకో 10 శాతం భక్తులు పెరిగే అవకాశం ఉన్నందున సుమారు 4లక్షల వరకు వచ్చే అవకాశం ఉన్నందున కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు.అనంతరం ధర్మపురి మున్సిపల్ కార్యాలయం అకస్మిక తనిఖీ చేశారు.పలు రికార్డులను దరఖాస్తులను పరిశీలించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించి, ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు? ఎంతమంది ప్రాసెస్ చేయబడ్డది? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి గురించి రివ్యూ తీసుకున్నారు.అలాగే ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంక ఎంత మంది ఇంటి పన్ను చెల్లింపు చేసేవారు ఉన్నారని వివరాలను ఆరా తీశారు. కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇరిగేషన్ డీ ఈ ఈ నారాయణ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఇ, డిప్యూటీ తహశీల్దార్ సుమన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మల్క కొమురయ్య గెలుపు పట్ల ఉపాధ్యాయుల హర్షం

**చురకలు ప్రతి నిధి,ధర్మపురి, మార్చి 05 :** ఇటీవల కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తపస్ బలపరిచిన శ్రీ మల్కా కొమురయ్య గారు ఒకటో నెంబర్ ప్రాధాన్యతతోనే మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో విజయం సాధించడం జరిగింది. ఇట్టి ఘన విజయాన్ని పురస్కరించుకొని బుగ్గారం మండల తపస్ సంఘ నాయకులు మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు గారికి మరియు బుగ్గారం కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్ రెడ్డి గారికి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్వీట్లు ఇచ్చి తమ ఆనందాన్ని పంచుకొని విజయోత్సవం జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమ అభ్యర్థి అయిన శ్రీ మల్కా కొమురయ్య గారిని ఒకటో నెంబర్ ప్రాధాన్యతతోనే గెలిపించి నందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులకు ఉన్నటువంటి 317 జీవో స్పౌస్ బదిలీలు పెండింగ్లో ఉన్న డిఏలు పిఆర్సి మరియు పదోన్నతులు తదితర సమస్యలను ఎమ్మెల్సీ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని రొట్టె శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల తపస్ అధ్యక్షులు సతీష్ మరియు ప్రధాన కార్యదర్శి ప్రకాష్ జిల్లా బాధ్యులు రఘునందన్ కిషోర్ శ్రీలత దొంతుల శ్రీధర్ ప్రణీత్ లచ్చన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే కరువన్నది అక్షర సత్యం

## -జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** కాంగ్రెస్ అంటేనే కరువు అన్న మాటలు ప్రభుత్వం వచ్చాక కళ్ళకు కట్టినట్టు తన పాలనతో చూపిస్తుందని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలో బుధవారం ఆమె పర్యటించారు. మండలంలోని పోతారంలో పండించిన పంటలకు సాగు నీరందక ఎండిన పంట పొలాలను ఆమె పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కేసీఆర్ పాలన ఓ స్వర్ణయుగం, ఎండిన, నేర్రెలు బారిన నేలలకు సాగు నీరు అందించి బంజరు భూములను కాళేశ్వరం నీళ్లతో సస్యశ్యామలం చేసి, టేలెండ్ ప్రాంతాలకు సైతం జల సిరులు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. రైతు బాధలు తెలిసిన వ్యక్తిగ రైతులకు అండగా నిలిచారాని, రైతు బంధు, 24 గంటల కరెంట్, రైతు భీమా, రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేసి రైతు బంధవుడిగా కేసీఆర్ వారి హృదయాల్లో చెరగని స్థానాం సంపాదించుకున్నరన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన స్వర్ణయుగం అయితే 14 నెలల కాంగ్రెస్ పాలన రైతు పాలిట రాక్షస పాలనగా మారిందని ఏద్దేవా చేశారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ నడుస్తున్న ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే పాలకులు ప్రజలను మభ్య పెట్టి రైతులను వంచించారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన అంటే కరువుకు కేరాఫ్ అన్న మాటలు ప్రజాక్షేత్రంలో కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో టేలెండ్ గ్రామాలకు నీరందక రైతులు గోస పడుతూ తన పంటలను ఎండ బెట్టుకునే పరిస్థితికి వచ్చిందన్నారు. సాగు నీరు లేక, భూ గర్భ జలాలు అడుగంటి మళ్ళీ ఉమ్మడి పాలన పరిస్థితికి అద్దం పట్టేలా పరిస్థితి గొచరిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నేతలు స్పందించి నీరులేక ఎండుతున్న పంటలను కాపాడు కునేందుకు, చివరి ఆయకట్ట వరకు నీరందించేలా చొరవ చూపి, రైతంగం ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు మాజీ సర్పంచ్ లు బైరి మల్లేష్ గుర్రపు స్వామి అరుణ్ నాయక్, నాయకులు ప్రసాద్ గంగాధర్ రామ్ చందర్ రావు నరసింగం శంకర్ రమేష్ రమణ రావు రాజయ్య , లక్షమయ్య రైతులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 5 :** జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను జగిత్యాల జిల్లా రెడ్డి జన వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘానికి స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన స్థలం కేటాయించడం గురించి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి జన వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 5 :** జగిత్యాల పట్టణంలోని టిఆర్.నగర్ కు చెందిన కడారి గంగాధర్ మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటో ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు తదితరులున్నారు.

## గోపులాపూర్‌లో ఎడ్ల బండ్ల పోటీలు



**చురకలు విలేకరి, బుగ్గారం, మార్చి 5 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి 13వ వార్షికోత్సవ సందర్భంగా ఎడ్ల బండ్ల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎడ్లబండ్ల పోటీల్లో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుండి ఉత్సాహవంతులు పాల్గొని బహుమతులు పొందటానికి ముందుకొచ్చారు. ఈ ఎడ్ల బండ్ల పోటీలకు మొదటి బహుమతి కన్నె మదన్ కుమార్ పావుతులం బంగారం ఇవ్వటానికి ముందుకు రాగా, రెండో బహుమతి కొమ్మునేని తిరుపతి 10 గ్రాముల వెండి ఇవ్వటానికి ముందుకు వచ్చారు. మూడో బహుమతి ఉసిరికపెల్లి రతన్ కుమార్ 8 గ్రాముల వెండి ఇవ్వడం జరిగింది. ఎడ్ల బండ్ల పోటీల్లో మొదటి బహుమతి తిరుమలాపూర్ బాష్ మియా పావు తులం బంగారం గెలుపొందగా, రెండో బహుమతి మాదాస్ శంకరయ్య (చర్లపల్లి) 10 గ్రాముల వెండి గెలుపొందారు. మూడో బహుమతి ఆర్ మధుకర్ (మేడారం) 8 గ్రాముల వెండి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి, విలేజ్ పోలీస్ ఆఫీసర్ పులి రవి కుమార్, కండ్లే మదన్ కుమార్, గాజుల సత్తయ్య బీర్పూర్ తిరుపతి,గైని రమేష్, మర్రిపల్లి రవీందర్ రెడ్డి, తుమ్మల రాజేష్, గైని శ్రీను, కండ్లే అంజి,గోవిందుల రమణ, బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 5 :** ఈరోజు స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 లో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ 25,వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కలిగిస్తూ ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ నిషేధంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించినారు కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు 25, వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఇంట్లో నుంచి వచ్చే తడి చెత్తను కంపోస్ట్ యాడ్ కు తరలించి ఎరువు తయారు చేస్తున్నామని తెలిపినారు ఇంట్లో నుంచి వచ్చే పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు ప్రజల నుండి తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని 120 మైక్రాన్ల కంటే తక్కువ మందంగాల ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని షాప్ యజమానులు ప్లాస్టిక్ కవర్ వాడరాదని జ్యూట్ బ్యాగులు వాడాలని పారిశుధ్యం పరిశుభ్రత స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాము పురపాలిక ద్వారా మేము అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైంది ప్రజలందరూ మెట్ పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుధ్య పనులను ఫీడ్ బ్యాక్ అనగా మీ మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయము తెలియజేయగలరు మరియు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ వి నరేష్ ఆర్పి లావణ్య పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్క్యూఏఎస్‌కు పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంపిక




**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 5 :** కొడిమ్యాల మండలంలోని పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ జాతీయ స్థాయి మహారాష్ట్ర మరియు తమిళనాడు బృందం వారు సందర్శించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జాతీయ స్థాయి విలువలకు లోబడి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించి పూడూరు ఆరోగ్య కేంద్రాన్ని ఎన్క్యూఏఎస్ లో ఎంపిక చేశారు. కాగా జగిత్యాల జిల్లా డిఎంహెచ్ఓ డా .ప్రమోద్ కుమార్ కు జాతీయ బృందం సభ్యులు సమాచారం అందించారు. పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో ఎన్క్యూఏఎస్ పనిచేసిన సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించారని కొనియాడారు.ఈ ఎంపికలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎంసీహెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్, డా. సతీష్, డిపిఓ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఈ రాజశేఖర్, ఎన్క్యూఏఎస్ జిల్లా మేనేజర్ నాగరాజు, ఏఎంఓ సత్యనారాయణ, హెచ్ఈఓ అవారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సత్యప్రసాద్, సూపర్వైజర్లు శ్రీనివాస్, మురళి, అలివేలు, ఎంఎల్ హెచ్పిలు, హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు ఆశాలు భాగస్వాములయ్యారు.

# అర్చకులపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 5 :** ఎండోమెంట్ ఆధీనంలోని ఆలయ అర్చకులపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఒక వైపు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించినా ఎక్కడో ఓ చోట ఇలాంటి ఘటనలు పునరవృత కావడం దురదృష్టకరమని మండల ధూప, దీప, నైవేద్య కమిటీ అధ్యక్షుడు సత్యకృష్ణ ప్రసాద్ శర్మ మండిపడ్డారు.ఈ సందర్భంగా బుధ వారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వెంకటరావుపేట హరహర మహాదేవ శివాలయ అర్చకుడి గత 15 సంవత్సరాలుగా ఆలయ పూజారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సాధువు ఉద్దవ్ బాబా యోగి సేవలను వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కొందరు దురుసుగా ప్రవర్తిస్తూ గదిలో తాళం వేసి ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా బలవంతంగా అర్చకుడి నుండి లాక్కున్న తాళాలను అప్పజెప్పి ఆలయ నిర్వహణ కు ఆటంకం లేకుండా సహకరించాలని, లేనియెడల సంబంధిత జిల్లా ఎండోమెంట్ అధికారి, జిల్లా పోలీసు అధికారి, సంబంధిత కలెక్టర్ కు తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో



కమిటీ సభ్యులు వెంకటేశ్వర శర్మ, ధరూర్ కృష్ణమాచార్యులు, టి కిషోర్ పంతులు, గద్దె లక్ష్మణస్వామి, రామ బ్రహ్మ స్వామి, చక్రపాణి స్వామి, ఆలయ ధర్మకర్త బ్యాంకు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం



**చురకలు విలేకరి ఎండపల్లి మార్చి 05 :** ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామానికి చెందిన సుంకె పోచయ్య కాలు ఇన్ఫక్షన్ గురి కాగా, ఇటీవలే వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా కాలు తొలిగించారు. అతనిది నిరుపేద కుటుంబం కావడంతో, ఇల్లు గడవడం కష్టంగా మారింది. విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత సౌజన్యంతో పోచయ్య కుటుంబానికి 50 కిలో ల బియ్యం, నిత్యావసర సరుకుల తో పాటు వెయ్యి రూపాయల నగదు ను అందజేశారు. నేడు( గురువారం) రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కుమారుడు సాయి ప్రభు వివాహం సందర్భంగా నిరుపేద బాధిత కుటుంబానికి సాయం అందజేసినట్లు సముద్రాల రమేష్ గుప్తా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానా కార్యదర్శి మోకెనపల్లి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడుఆరెల్లి అనిల్, కోమటిపల్లి అఖిల్, జాడి శ్రవణ్, ఆరెల్లి శ్రీహరి, దర్గం యోహాన్, మెడపట్ల శిరీష్, మధు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జడ్పీ సిఈవో



**చురకలు విలేకరి, బీర్‌పూర్, మార్చి 5 :** బీర్ పూర్ మండలంలోని చిత్రవేణి గూడెంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 74 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, గత వారం నుండి లబ్ధిదారులు 18 ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించగా బుధవారం జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు పలు సూచనలు చేసి, త్వరగా నిర్మాణం చేపట్టాలని సూచించి, నిర్మాణ శైలిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ ఎంపీడీఓ లచ్చాలు, పంచాయితికార్యదర్శి లివిన్ ఆదిత్య, మాజీ సర్పంచ్ చిక్రం సుగుణ మారుతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి రూ.1లక్ష విరాళం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, మార్చి 5 :** ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు తాను సంపాదించిన మొత్తంలో సమాజ హితం కోసం ఎంత దానం చేస్తున్నామన్నది విషయం అదే నలుగురికి ఆదర్శం. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర రిటైర్డు లైన్ ఇన్స్పెక్టర్ చింతకింది హనుమంత్ ప్రసాద్ తన పెన్షన్ నుండి 1 లక్ష రూపాయలు ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమం కొరకు విరాళం అందించారు.ఆయనను మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హనుమంత్ ప్రసాద్, జమున దంపతులను అభినందించారు. ఇలాంటి ఉద్యోగులు అరుదుగా ఉంటారని, ఉద్యోగాలు చేసి జీవితంలో మంచిగా స్థిరపడిన ఉద్యోగులు ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని వృద్ధులు, అనాథల సంక్షేమం కొరకు పాటుపడితే గొప్ప సంతృప్తి లభిస్తుందని ఉద్బోధించారు. ఇదే పరిపూర్ణ మానవత్వం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ మనోహర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, సురభి భూమరావు, సుఖేందర్ గౌడ్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తికి జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** జగిత్యాల జిల్లా పెడగపెల్లి పోలీస స్టేషన్లో మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడి బాలిక ఆత్మహత్యకు కారకుడైన ఎట్టెం రవి(22) అనే వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ బుధవారం జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎట్టెం రవి అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిఎస్తున్నానని వేధించగా, సదరు మైనర్ బాలిక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసులో అప్పటి ఎస్ఐ శ్వేత కేసు నమోదు చేసి కోర్టుకు ఆధారాలను సమర్పించారు. ఈ కేసును వివరించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితుడైన ఎట్టెం రవికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.3వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయవిచారణ, న్యాయ నిరూపణ వేగవంతంగా చేసి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటానికి కృషి చేసిన పిపి చీటి రామకృష్ణరావు, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సాగర్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు శ్రీధర్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సైబర్ నేరాల, సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**-సైబర్ సెల్ డిఎస్పీ డి.వి రంగారెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెల్ డిఎస్పీ డి.వి రంగారెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యమని సైబర్ సెల్ డిఎస్పీ డి.వి రంగ రెడ్డి అన్నారు. నలంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సైబర్ క్రైం, షీ టీం పై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన,నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్,జాబ్ ఫ్రాడ్,సైబర్ స్లావరీ, సైబర్ స్టాకింగ్ ,ఏపీకే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నా యని, వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుంద న్నారు.ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.అదే విదంగా మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో షి టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్ఐ దినేష్, నలంధ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య కోర్సుతోనే..ఉపాధి అవకాశాలు

**-మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు**



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 5 :** వృత్తి విద్య కోర్సుతోనే యువత ఉపాధి అవకాశాలు పొందుతున్నారని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్టు భవనంలో ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఆధ్వర్యంలో హోమ్ ఎయిడ్ హెల్త్ నర్సింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్,బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి,యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో యువత కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన సంస్థలు ముందుకు వచ్చి ఎంతోమంది పేద యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యతను పెంచి,ఉద్యోగ అవకాశాలు కల్పించడం సామాజిక బాధ్యత అని అన్నారు. మండలంలోని గిరిజన గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ,యువకులు నైపుణ్య కేంద్రాలు కల్పించే శిక్షణను అందిపుచ్చుకొని అభివృద్ధిని సాధించాలని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను ట్రస్టులో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి మొయ్య మహేష్, ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, చిన్న జీయర్ ట్రస్ట్ ఇన్చార్జి రాజు,ఫౌండేషన్ ప్రతినిధులు రాజారెడ్డి,రఘుపతి,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం వద్ద భాజపా నేతల ఆందోళన

**-ఈఓ శ్రీనివాస్ చొరవతో విరమణ**



**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహించ నున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవ స్థల వేదిక మార్పు గురించి భాజపా నేతలు బుధవారం దేవస్థానం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈఓ శ్రీనివాస్ చొరవతో ఆందోళన విరమిం చారు. 2రోజుల క్రితం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అయినా పట్టించుకోకుండా ,స్థలం మార్పిడి పై పునఃరాలోచన చేయాలని చేసిన డిమాండ్ను, లెక్కచేయకుండా మళ్లీ అదే స్థలంలో పనులు ప్రారంభిస్తున్నారని,ఈ విషయం తెలిసి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవస్థానం ముందర ఆందోళన కార్యక్రమం చేయడం జరిగిందని భాజపా నేతలు పేర్కొన్నారు. దేవస్థానం ఈవో గారు వచ్చి సాను కూలంగా స్పందించి మళ్లీ అందరితో చర్చించి పునఃరాలోచన చేద్దామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిం చడం జరిగిందని పేర్కొన్నారు.భాజపా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగానే ప్రవర్తిస్తదని, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హిందూ పండుగల అప్పుడు, హిందువుల భక్తుల మనోభావాలు ఆలోచించకుండా ఇలాంటి మనోభావాలు దెబ్బతీసే కార్యక్రమాలు చేస్తదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ హిందూ వ్యతిరేకి ప్రభుత్వమని అన్నారు.కళ్యాణం ప్రతిపాదిత సంబంధించిన స్థలం పశువుల ఎముకలతో, డైపర్లతో, మురికి నీళ్లతో దుర్వాసనతో కలిగి ఉన్న స్థలంలో ఏ విధంగా మీరు స్వామి వారి కళ్యాణం చేస్తారని ప్రశ్నించామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ , మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్ కుమార్, కస్తూరి మురళి, తిరుమందాస్ సత్యనారాయణ, రాయల రవికుమార్ షిండే, సంగి మాధవ్, మండలోజు సూరజ్, ఆనందాస్ నవీన్, బాకీ అనిల్, ఆప్పం మల్లేష్, అప్పం శ్రీనివాస్, వెలగందులో ప్రణీత్, సుంకు మధుసూదన్, బాకీ అనిల్, గుండి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# అమృత మిల్క్ సెంటర్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ

**-తనిఖీల్లో వెలుగు చూసిన కాలం చెల్లిన ఆహార పదార్థాలు**




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మార్చి 05 :** సామాన్య మధ్యతరగతి ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు నాసిరకం ఆహార పదార్థాలతో వివిధ రకాల పదార్థాలను తయారు చేసి ప్రజలకు రోగాలను అంటగడుతూ వారు మాత్రం సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో నిరంతరం ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు కొనసాగుతున్న కొందరు తమ పద్ధతిని మార్చుకోకపోగా దాడులు తమను ఏమి చేస్తారో చోటా మోటా నాయకుల అండదండలను చూసుకొని కొందరు వ్యాపారులకు ఆడింది ఆట.. పాడింది పాటగా కొనసాగుతోంది.మెట్ పల్లి పట్టణంలోని రాజ కళామందిర్ సినిమా టాకీస్ లేడీస్ గేట్ వద్ద ఉన్న అమృత మిల్క్ సెంటర్‌లో బుధవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆకస్మికంగా తనిఖీ చేశారు.కల్తీ నెయ్యి,అన్ని రకాల పచ్చళ్ళు వాటిని తయారు చేయడానికి వెబ్‌సైట్ కల్తీ పదార్థాలను సీజ్ చేశారు.మిగత కొన్ని పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనంలో డంపింగ్ యార్డ్ కు ఉంచారు. అమృత మిల్క్ సెంటర్ విక్రయిస్తున్న పదార్థాలు కాలం చెల్లినవిగా పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అమృత మిల్క్ సెంటర్ యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు పదార్థాలను ఎక్స్‌పైరీ గమనించిన తర్వాతనే కొనుగోలు చేయాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సూచించారు. మరొక్క సారి అమలు కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ స్పెక్టర్ అనూష హెచ్చరిక.

# రైతులను తప్పుదోవ పట్టించడం సరికాదు



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 5 :** తప్పుడు ఆరోపణలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించడం సరికాదని చిట్టాపూర్ సోసైటీ చైర్మన్ నేరేళ్ల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిట్టాపూర్ సోసైటీలో అవినీతి జరిగిందంటూ కొందరు రైతులను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ప్రస్తుత పాలక వర్గా హయాంలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. గత పాలకవర్గ హయాంలో అవినీతి ఆరోపణలు వచ్చాయని అధికారులు విచారణ జరిపి రూ. పదకొండు లక్షల 70 వేలా 93 రూపాయలు వారిపై సర్చా ఛార్జి ఆర్డర్ జారీ చేశారని వివరించారు. 2020 నుంచి ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి విచారణ జరిపిన మాకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఒక వ్యవస్థపై అనవసర ఆరోపణలు చేయోద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు శంకర్, రాధ, రాజరెడ్డి, ఎలాల నారాయణ, అంజన్న, గడ్డం మారుతి, సురకంటి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో పురాతన నాణేలు లభ్యం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** జగిత్యాల జిల్లాలో పురాతన వెండి నాణేలు లభ్యమయ్యాయి. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లిలో బుధవారం ఉపాధిహామీ పథకం కింద కూలీలు పనులు చేస్తుండగా ఈ నాణేలు బయటపడ్డాయి. బతికేపల్లి గ్రామ శివారులోని పెద్దగుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తుండగా 20 పురాతన వెండి నాణాలు బయట పడ్డాయి. వెండి నాణాలపై ఉర్దూ భాష ఉందని కూలీలు తెలిపారు. ఈ విషయం గ్రామస్థులు రెవెన్యూ, పోలీస్ అధికారులకు తెలియజేశారు. దీంతో నాణేలను పరిశీలించిన పోలీస్, రెవెన్యూ అధికారులు పురావస్తు శాఖ అధికారులకు అప్పగించారు.

# నరసింగరావు సేవలు సదా స్మరణీయాలు

**-విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపం**




**రామ కిష్టయ్య సంగన భట్ల**

స్మిత ముఖులు, సౌమ్యులు, అజాత శత్రువులు, హాస్యప్రియ వచోవిలాసులు కల్లాకపటము లేక పలు రంగాల్లో సేవలను అందించిన దివంగత ఇందారపు నరసింగరావు బహుముఖ సేవలు సదా స్మరణీయాలని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్మపురి శాఖ కీర్తించింది. బుధవారం సంఘ అధ్యక్షులు కొరిడె విశ్వనాథ శర్మ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి,సమావేశంలో పెన్షనర్ సంఘశాఖా సీనియర్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, జిల్లా శాఖా మాజీ ఉపాధ్యక్షులు ఇందవరపు నర్సింగరావు, విశ్రాంత గెజిటెడ్ ప్రధానాధ్యపకులు దివంగతులైన విషయము గురించి సభ్యులు సంతాపము తెలియజేసి, విచారము వ్యక్త పరుస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి,తీర్మాన ప్రతిని ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు.30 సెప్టెంబర్ 1933 న ధర్మపురిలో సత్సంప్రదాయ కుటుంబ మున ఇందవరపు రామకిష్టయ్య, శ్రీమతి రాజ్యలక్ష్మి ల గర్భశుక్తి ముక్తా ఫలంగా జన్మించిన నర్సింగరావు, ధర్మపురి లో వీధి బడిలో ప్రాథమిక విద్య అభ్యసించిన తర్వాత ఉన్నతవిద్య లను లక్షటిపేట,జగిత్యాలలోను గావించి , ఉస్మానియా విశ్వవిద్యాలయం లో బిఏ, ఏమ్మే బిఈడీలను పూర్తి చేసి నారన్నారు.19వ యేట 1952లో ప్రభుత్వోపాధ్యాయులుగా మొదట ధర్మపురి యందు నియమితులై విద్యార్థులకు గణిత శాస్త్రము తోపాటు సైన్స్, ఇంగ్లీష్‌లను కూడా బోధించి నారని,1965 తరువాత ముస్తాబాద్ , మహబూబ్ నగర్ రాయికల్ పాఠశాల లలో హెచ్ ఎం గా , 1977లో ఉప పర్యవేక్షణ అధికారిగా,భీమదేవరపల్లి , జగిత్యాల , ధర్మపురి లో, తర్వాత జగిత్యాల ఓల్డ్ హైస్కూల్ లో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా,రిటైర్ అయ్యేవరకు అమూల్యమైన అద్భుతమైన సేవలను అందించినారని పేర్కొన్నారు. 1991 సెప్టెంబర్ 30 న తన జన్మదిన రోజు ననే పదవీ విరమణ చేసినారన్నారు. ధర్మపురిలో పని చేసే సమయములో స్థానిక సంస్కృతాంధ్ర కళాశాలలో కూడా సేవాభావముతో ఏ వేతనము తీసుకోకుండా విద్యార్థులకు ఆంగ్లమును బోధించేవారను, విద్యార్థుల ఫట్ల మిక్కిలి వాత్సల్యం తో ఉండే వారన్నారు. దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రదానాధ్యాపకుడుగా అవార్డ్ పొందడమే కాక ఇంకా అనేకమైన అవార్డ్ లు, సన్మానములు పొందినారని, సామాజిక సేవలతో పాటు ఉపాధ్యాయ సంఘలలోను అధ్యక్ష బాధ్యతలను , విశ్రాంతులైన పిదప ధర్మపురి మండల శాఖకు అధ్యక్షులుగా , ఆ తరువాత జిల్లా స్థాయికి ఉపాధ్యక్షులుగా , స్థానిక సంస్కృతంధ్ర కళాశాలలో కార్యవర్గ సభ్యులుగా ఆయన సేవలు చాలా ప్రశంసనీయములైనవన్నారు.మధ్వచారి శ్యామసుందర శాస్త్రి 1969లో వెలువరించిన 'నాడు నేడు'లో నర్సింగరావు గారు వ్రాసిన శేషప్పచరిత్ర పై పరిశోధనాత్మక వ్యాసము, ధర్మపురి చరిత్ర, "శాలివాహన కాల వ్మాయము" గురించిన వ్యాసము అద్భుతములై నవని, నేటికి ఆ వ్యాసములు చారిత్రక విద్వాంసుల మన్ననను పొందుతున్న వన్నారు.ధర్మపురిలో జరిగిన వేద సదస్సు కు సంబందించిన ప్రత్యేక సంచికలో "భాగవతములో భూగోళము" తో పాటు వివిధ పత్రికలలోను ముద్రితములైన అనేకములైన వ్యాస ములు వారి "బహుముఖ ప్రజ్ఞత"ను చాటి చెప్పుచున్నవన్నారు. భగవద్భక్తి పరాయణులై, నిత్య దేవతార్చనతో పాటు ఇలవేల్పైన స్థానిక నరసింహ స్వామి దేవాలయములో ఉపనిషత్తులు పారాయణము జేసేడివారని, ఆయన జీవన విధానము ముందుతరాలకు మార్గాదర్శకమైనదని పేర్కొన్నారు.

# దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** గత కొంతకాలంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఉబది శేఖర్ అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. బుధ వారం జగిత్యాల డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడు పట్టణ, గ్రామాల శివారులో గల దేవాల యాలను లక్ష్యంగా చేసుకుని దొంగత నాలు పాల్పడతాడని, ఇటీవల ఎస్ కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో గల నల్ల పోచమ్మ దేవాలయంలో, కోరుట్లలోని దేవాలయంలో దొంగత నాలకు పాల్పడ్డాడని తెలిపారు. బుధవారం పట్టణ సీఐ వేణుగోపాల్ రోజువారి తనిఖీల్లో భాగంగా చిన్న కెనాల్ వద్ద తనిఖీలు చేస్తుండగా నిందితుడు శేఖర్ పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానంతో నిందితున్ని పట్టుకొని అతని వద్ద గల అనుమానాస్పద వస్తువులను తనిఖీ చేయగా నిందితుని వద్ద దేవాలయాలలో దొంగతనానికి పాల్పడ్డాడని వస్తువులు లభ్యమయ్యాయని, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితునికి సహకరించిన మహిళ పరారీలో ఉందని వివరించారు. గత రెండు రోజుల క్రితం నర్సింగ్ కళాశాల, సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో దొంగతనాలకు పాల్పడిన బాల నేరస్థుడిని కూడా అరెస్టు చేసి జూనైల్ హెూమ్ కు తరలించామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గర్రెపల్లి ఆధ్యాత్మిక ప్రవచనము

**-ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ**
**-మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :** మంత్రపురిలోని శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 3 నుండి 9 వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయవర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం 8:30 గంటల నుండి 1:00 వరకు గురు వందనము నిత్య పూజ గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణ స్వాహా కారము అలాగే సాయంత్రం 5 గంటలకు సుహాసినిలచే స్తోత్ర పారా యణము, ప్రదోష పూజ రుద్రక్ర మార్చన, బ్రహ్మశ్రీ వేదమూర్తులు గర్రెపల్లి మహేశ్వర శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనము, ప్రసాదన వితరణ అనంతరం మంథని గ్రామ భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించినట్లు బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి



ఉమా శంకర్ గణాపాఠి వారి బృం దము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేష్ అవధాని,ఆమ్నాయవర్ధిని మిత్ర బృందము వారు తెలిపారు.ఈ కార్య క్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కొలువుదీరిన మంథనిలో ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్ లు తెలిపారు. ఎంతో ప్రతిష్ట కలిగిన ఈ ఆలయాన్ని పునరుద్ధరించే మహాభాగ్యం కలిగినందుకు వారు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రం లో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణం లో బుధవారంప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.మొదటి సంవత్సరం పరీక్షకు 190 మంది హాజరు కావలసి ఉండగా 5 గురు విద్యార్థులు హాజరు కాలేదని 185 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

## రైతు అవగాహన సదస్సు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 05 :** మ్యాన్ క్రైండ్ అగ్రిటెక్ వారి ఆధ్వర్యంలో వీణవంక గ్రామంలో రైతు అవగాహన సదస్సు బుదవారం నిర్వహించారు.రబి సీజన్లో వరి , మొక్క జొన్న పంటల లో తరుచుగా వచ్చే వేరుకుళ్ళు, కాండం కుళ్ళు, అగ్గి తెగులు సమస్యలు గురించి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బ్లూ ష్యూర్ డెవలప్మెంట్ హెడ్ రితురాజ్ శర్మ గారు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ మేనేజర్ కె.వి రమణారెడ్డి గారు,సీనియర్ టెరిటరీ మేనేజర్ పి. సందీప్ గారు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఏ. సందీప్ రెడ్డి గారు రైతు సేవక్ అగ్రీమాల్ ప్రోపెటర్ ఎమ్. కోటేశ్వర రావు, సురేష్ రెడ్డి. ఫీల్డ్ సుప్రవైజర్ జి.చంద్రమౌళి, రైతులు శ్రీనివాస్ గెల్లు కొమురయ్య శ్రీనివాస్ సది విష్ణు కుమార్ రాజేందర్ పున్నంచందర్ తో పాటు వంద కు పైగా రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిఎల్‌పిఓ కె సతీష్ కుమార్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5 :** రామగిరి మండలంలోని గ్రామపంచాయతీ రత్నాపూర్ యందు ఆకస్మికంగా పర్యటించి జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేయడం జరిగినది. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని ఎస్ డబ్ల్యుఎం షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయవలనని మరియు ఇంటి పన్ను వసూలు 3 నెల వరకు 100% పూర్తి చేయవలెనని, పంచాయతీ కార్యదర్శి మొదటి ప్రాధాన్యతగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహనా కలిపించేటాట్లు చేయాలనీ, ఆదేశించానారు. మరియు గ్రామ పంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్దతో నిర్వహించలని ఆదేశించినారులి. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు.ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు.

# కష్టపడి పని చేద్దాం గులాబీ జెండా ఎగరేద్దాం

**-తెలంగాణ ప్రజలంతా మళ్లీ కేసీఆర్ కావాలంటున్నారు**
**-నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి హుజురాబాద్ మార్చి 05 :** రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందరం కష్టపడి పనిచేసి హుజరాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జండా మరోసారి ఎగరవేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం హుజరాబాద్ కేసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇల్లంతకుంట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని, హామీలన్నీ నెరవేర్చే వరకు కాంగ్రెస్ నాయకులను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణకు కెసిఆర్ అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. మరో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పూర్తిస్థాయిలో ఉందని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల గొంతుకలం కావాలని అన్నారు. అతి త్వరలోనే సర్పంచ్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎన్నికలు జరగనున్నాయని కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నియోజకవర్గ మొత్తం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా తనకు అండగా నిలబడి గెలిపించిన వారందరినీ గెలిపించుకునే బాధ్యత తనదేనని అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞత తెలిపేందుకు ఏప్రిల్ నెలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ సమావేశాల్లో మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, సీనియర్ నాయకులు చుక్కా రంజిత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొమురెల్లి, ఇల్లందకుంట మండలంలోని ఇల్లంతకుంట, శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల, వాగోడ్డురామన పల్లి, సిరిసేడు, పాతర్లపల్లి, భోగంపాడు, మర్రివానిపల్లి , గడ్డివానిపల్లి, టేకుర్తి , చిన్న కోమటిపల్లి, రాచపల్లి, మల్లన్న పల్లి, వంతడుపుల బూజునూర్, సీతంపేట గ్రామాలకు సంబంధించిన మాజీ గ్రామ సర్పంచులు నాయకులతోపాటు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సి ఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తర్ణలో

# ఆది శ్రీనివాసుకు సముచిత స్థానం కల్పించాలి

**-రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు విస్తృత స్థాయి సమావేశం విన్నపం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 05 :** రాష్ట్ర తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తర్ణలో ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు సముచిత స్థానం కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు సంఘం విస్తృత సాయి సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని సాయి నగర్లోని మున్నూరు కాపు కళ్యాణం మంటపంలో మున్నూరు కాపు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవన్న అధ్యక్షతన బుధవారం జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సర కాలం గడుస్తుందని దానికి నిధులు నియామకాలు చేపట్టలేదని ఇప్పటికైనా ఏర్పాటు చేయించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే నని ఆయన పేర్కొన్నారు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపు కులాలకు చెందిన నాయకులు జెడ్పి టిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచు ఎన్నికలలో అన్ని కులాల వారి మద్దతుతో గెలుపొంది తమ సత్తా చాటాలన్నారు, మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు,ఆయా గ్రామాలలో ఆయా మండలాల్లో ఒకే పదవికి మునూరు కాపు కులానికి చెందిన ఇద్దరూ పోటీ పడకూడదన్నారు, ఒకవేళ పోటీ పడితే అక్కడి స్థానిక మండల నాయకత్వం బాధ్యత వహించి ఒక్కరినే పోటికి నిలపాలని మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటే గెలుపు ఖాయమన్నారు, జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు కులానికి చెందిన ప్రతినిధులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చందుర్తి ఏఎంసీ చైర్మన్గా తిరుపతిని కోనరావుపేట మండలం నిజాంబాద్ ఏఎంసి చైర్మన్గా కచ్చకాయల ఎల్లయ్యను గంభీరావుపేట ఏఎంసీ చైర్మన్గా కోమిరిశెట్టి విజయ తిరుపతిని నియమించినందుకు , మరికొందరికి ఏఎంసీ డైరెక్టర్గా అవకాశం ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడ లేని విధంగా కులగణన చేపట్టిందని కొందరు కులగణనలో వివరాలు నమోదు చేసుకోని వారికీ మళ్లీ అవకాశం కల్పించినందుకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా తగ్గించడంపట్ల సమావేశం అభ్యంతరం వ్యక్తం చేస్తూ తిరిగి సవరించాలని సమావేశం డిమాండ్ చేసింది,పార్టీలు వేరైనా మనమంతా ఒక్కటి అనే నినాదంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేంద్ర హెూమ్ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్సీ కొమురయ్యలతో సంఘాన్ని అభివృద్ధి పరుచుకోవాలని సమావేశం తీర్మానించింది, బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఉప సంఘానికి మంత్రివర్గానికి సమావేశం కృతజ్ఞతలు తెలిపింది.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన కొమురయ్యకు సమావేశం కృతజ్ఞతలు తెలిపింది.ఏ ఎం సి చైర్మన్ లను సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోంశెట్టి శంకర్ శాలువలు కప్పి అభినందించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ పట్టణ అధ్యక్షులు అగ్గి రాములు ,ఇప్పపూల అజయ్, మోడీ జిల్లా అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, నమాల పోశెట్టి , జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్లూరి చందన, కల్లూరి రాజు, వెంకన్న, మేగి నరసయ్య జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తడకల దేవరాజు, ఇప్పపూల లక్ష్మణ్, న్యాయవాది ఆంజనేయులు, మెంగని మనోహర్, ఎల్లారెడ్డిపేట చెందుర్తి గంరావుపేట ముస్తాబాద్ ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షులు నంది కిషన్ , తిరుపతి, లక్కాకుల మల్లేశం, మెంగని రాజు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,



## ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా 119 సహాయం కింద చెక్కు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 05 :** వీణవంక మండల పరిధిలోని ఫోటోగ్రాఫర్స్ అసోసియన్ ఆధ్వర్యంలో తోటి ఫోటోగ్రాఫర్ సభ్యుడు చల్లూరు గ్రామానికి చెందిన వేల్పుల రాజు ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా 119 సహాయం కింద ఒక లక్ష అరవై వేల(1,60,000) రూపాయలను చెక్కును అతని భార్యకు బుదవారం అందించారు. వారు మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీతో జీవనం సాగిస్తున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు సంగే మోహన్, ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, కుటుంబ భరోసా ఇన్చార్జి కర్రె నాని,తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సలహాదారు మహిమల కేదార్ రెడ్డి,తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లాడే రవి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లా కుటుంబ భరోసాఇన్చార్జి భూపతి సూరిబాబు, శ్రీనివాస్, భాస్కర్,సంతోష్, కంకల రమేష్, దయ,ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద షి టీమ్స్ డెకాయ్ ఆపరేషన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :** పరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిలను షీ టీం సిబ్బంది బుధవారం పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి లో గల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను పెద్దపల్లి షి టీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి వద్ద నుండి స్కూటీ స్వాధీనం చేసుకుని రామగుండం పోలీస్ స్టేషన్ నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగింది.ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100,రామగుండం షీ టీం నెంబర్ 6303923700,ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చును.

## మల్కపేట రిజర్వాయర్‌ను పరిశీలించిన ప్రభుత్వ విప్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 05 :** మల్కపేట రిజర్వాయర్ ను బుధవారం ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు.మల్కాపేట రిజర్వాయర్ నుండి ఒక పంపు ద్వారా ఎన్ని టీఎంసీల నీళ్లు వదులుతున్నారని అక్కడే ఉన్న ఇరిగేషన్ అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఆది శ్రీనివాస్ వెంట అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

**-ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ ధర్మపురి, మార్చి 5 :** శ్రీలక్ష్మి నర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ధర్మపురి పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ నెల 10వ తేదీ నుండి 22 వరకు జరిగే బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పై కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి గోదావరి నది ఘాట్లను భక్తులకు స్నానమాచరించే పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నది తీరాన భక్తులకు ఇబ్బంది కలగకుండా లైట్స్, చలవ పందిర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు దుస్తువులు మార్చుకోవడానికి గదులు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ , ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఆలయ ప్రాంగణం, ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు. నూతనంగా ప్రభుత్వ విప్ అడ్లూరిలక్ష్మణ్ కుమార్ ప్రతిపాదించిన శ్రీ మట్టంలో 4 ఎకరాల ఖాళీ స్థలంలో స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. శ్రీ వారి కళ్యాణానికి కోసం దేవాలయ శాఖ అనుమతితో కళ్యాణ వేదిక వద్ద కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గత ఏడాది భక్తులు సుమారు 3లక్షల వరకు వచ్చారని, ఈ సారి ఇంకో 10 శాతం భక్తులు పెరిగే అవకాశం ఉన్నందున సుమారు 4లక్షల వరకు వచ్చే అవకాశం ఉన్నందున కావాల్సిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం ధర్మపురి మున్సిపల్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను పరిశీలించారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు ఎంతమంది ప్రాసెస్ చేయబడ్డదని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి గురించి రివ్యూ తీసుకున్నారు. ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంక ఎంత మంది ఇంటి పన్ను చెల్లింపు చేసేవారు ఉన్నారు వివరాలను ఆరా తీశారు. కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఈఓ శ్రీనివాస్, మున్సిపల్ ఇరిగేషన్ అధికారి నారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఇ, డిప్యూటీ ఎమ్మార్వో సుమన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజి,ఎస్ కె ఎన్ ఆర్ ఉమెన్స్ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, ఎన్ఎస్వి జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్లను బుధవారంజగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం విద్యార్థులు 14,450 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాలు ప్రాంతాలలో బిఎన్ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ఒక నిమిషం ఆలస్యాన్ని తాజాగా 5 నిమిషాలు సడలిస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఇంటర్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి నారాయణ, ఎమ్మార్వో రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ దంపతుల

# స్ఫూర్తిదాయకమైన నిర్ణయం



**- మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం**

**- దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :**

గోదావరిఖనిలోని ఉల్లిగడ్డల బజార్ లో హెూల్ సేల్ వ్యాపారం నిర్వహిస్తున్న కొత్త చంద్రప్రసాద్-వరలక్ష్మి దంపతులు బుధవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. వరలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం ఇద్దరి నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని దంపతులిద్దరూ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సంధ్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు, ఎస్ ఎం ఎస్ ప్లాంట్ మాజీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు కు దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రసాద్ తల్లిదండ్రులు కొత్త రాజయ్య-వజ్రమ్మతోపాటు  బంధువులు గుండా శంకరయ్య, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

**-డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :** నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియాలోని వివిధ గనులు విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు,. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, విభాగాధిపతులు రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్దన రెడ్డి, ఐలయ్య, ఉదయ్ హరిజన్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**-ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వనజా వెంకటయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 5 :** సింగరేణి సంస్థ ఆర్జీ2 ఏరియాలో ఈ నెల 7వ తేదీ నుండి 12 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వనజా వెంకటయ్య తెలిపారు. బుధవారం  సిఇఆర్ క్లబ్ నందు మహిళలతో సమావేశము ఏర్పాటు చేసి కార్యక్రమ వివరాలను తెలిపారు.తేదీ: 07 న శుక్రవారం రోజున ఉ 9 గం.లకు ఎస్సీఓఏ క్లబ్ నందు క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు అదే రోజు శుక్రవారం రోజున సాయంత్రం 4 గం.లకు జీఎం ఆఫీస్ నందు మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు 8న శనివారం రోజున ఉ 9 గం.లకు సిఇఆర్ క్లబ్ నందు అందరూ మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.: 12 న బుధవారం రోజున ఉ 9 గం.లకు సిఇఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది.సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి మహిళా దినోత్సవ ఖ్యాతిని పెంపొందించే విధంగా మహిళలతో సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు మొదలైన కార్యక్రమాలు, మహిళా ఉద్యోగులకు, ఏరియాలోని అన్నీ కాలనీ మహిళలకు ఆటల పోటిల విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని ఏరియా సేవా అధ్యక్షు రాలు శ్రీమతి వనజా వెంకటయ్య తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమములో డివైపిఎం శ్యామ్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, ఎస్సీఓఏ క్లబ్ సెక్రెటరీ కల్పనా, సభ్యులు సృజన, సేవా కొఆడినేటర్ బి.దేవరెడ్డి మరియు 8 ఇంక్లైన్ కాలనీ మరియు పోతన కాలనీ మహిళలు పాల్గొన్నారు.